


# కల్లోజి ఔదార్యం..

- జ్యోతి వృద్ధాశ్రమానికి రెండు కూలర్లు వితరణ
- పుట్టిన రోజు సందర్భంగా అందజేసిన కల్లోజి శ్రీనివాస్
- కల్లోజిని నిండు మనసుతో దీవించిన వృద్ధులు
- జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



**కొత్తగూడెం, మార్చి20(కెరటం ప్రతినిధి)**

టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్ - 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఔదార్యం చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్తగూడెం పట్టణంలోని జ్యోతి వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు 12000 విలువైన రెండు కూలర్లను అందజేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. తమ సమస్యలను గుర్తించి తన పుట్టినరోజు సందర్భంగా రెండు కూలర్లు అందజేసిన కల్లోజు శ్రీనివాసరావు ఆశ్రమంలోని వృద్ధులు నిండు మనసుతో దీవించారు.



**జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

టియుడబ్ల్యూజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు కొత్తగూడెం క్లబ్లో విలేకరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేయించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మోటమర్రి రామకృష్ణ సీమకుర్తి రామకృష్ణ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్ రెడ్డి, నరేష్, అఫ్జల్ పఠాన్, చింతల చిరంజీవి,కెరటం శ్యామ్, సూర్యా భాయ్, తెలంగాణ సురేష్, రాము, రాందాస్ నాయక్, కిరణ్, సూరి, కాకటి బాబు, కరుణాకర్, నరేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమానికి పెద్దపీట

- ఉద్యోగులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం
- ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్
- వర్క్ షాప్ హెచ్.ఓ.డి టి.శ్రీకాంత్‌తో బాంచి కమిటీ సభ్యుల భేటి



**కొత్తగూడెం, మార్చి20(కెరటం ప్రతినిధి)**

కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, ఉద్యోగులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. ఐఎన్‌టియూసి సెక్రటరీ జనరల్ బి.జనప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్, హెచ్.ఓ.డి టి.శ్రీకాంత్‌తో ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా వర్క్‌షాప్, హెచ్.ఓ.డి, ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులకు అభినందనలు పాటు శుభాకాంక్షలు తెలియజేశారు, వారు మాట్లాడుతూ ఏరియా వర్క్‌షాప్ ఉద్యోగులు పని స్థలాలలో సేఫ్టీతో చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, కార్మికుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ నాయకులు, బ్రాంచ్ సెక్రటరీ అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవీర ఐమస్స్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ బొజ్జ వెంకటస్వామి, నాయకులు యం.డి సత్తార్ పాష, సముద్రాల శ్రీనివాస్, జివిఎల్ శ్రీనివాస్, బాబుద్దిన్, కిరణ్, శ్రీమన్నారాయణ, గోపాల్, గొగ్గేల శ్రీనివాస్, కొప్పుల కుమార్, టిఆర్ఎస్ రాజు,చంద్రశేఖర్, సమ్మయ్య, ఎం.డి గౌస్, శ్రీహరి,టి.రమేష్, శివరాం, కార్యకర్తలు, సభ్యులందరు పాల్గొన్నారు.



## బిజెపి అంతం మాదిగల పంతం

**మాదిగ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు**

**కొత్తగూడెం, మార్చి20(కెరటం ప్రతినిధి)**

;మాదిగలను మోసగించిన బిజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పాలని మాదిగ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు పిలుపునిచ్చారు. బుధ వారం మండల కేంద్రంలో కార్య కర్తల సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. మాదిగలకు 12 శాతం రిజ్వేషన్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హైదరబాద్‌లో జరిగిన మాదిగల సభలో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి కాలయాపన కోసం కమిటీని ఏర్పాటు చేయటం మోసగించటానికేనని అన్నారు. వారి ఎత్తుగడలను మాదిగలకు వివరించేందుకు ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీన సంగారెడ్డిలో జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. బిజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసి నాయకులు మోదుగు సుగుణరావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, దేవేందర్ పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీవారి అభిషేకం

**హైదరాబాద్, మార్చి20(కెరటం ప్రతినిధి)**

శ్రీ సముద్రాల శ్రీనివాస చార్యులు, గోవర్ధన భట్టాచార్యుల మరియు వారి పరివారంచే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా శ్రీవారి అభిషేకం కార్యక్రమం జరిగినది. అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి 3వ పుష్కర, 36వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు స్వామి వారి అభిషేకము, తిరువీది, నిత్య హోమం జరిగినది. ఈ కార్యక్రమం పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంప తులతో పాటు పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అభిషేకాన్ని తిలకించి తరించి పోయారు. భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేసి వేద పండితులు వేద ఆశీర్వచనములు అందజేశారు.





## స్వరాజ్ ట్రాక్టర్ షోరూం ప్రారంభం

**రిబ్బన్ కట్ చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**కొత్తగూడెం, మార్చి20(కెరటం ప్రతినిధి)**

విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వరాజ్ ట్రాక్టర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. రిబ్బన్ కటింగ్ అనంతరం షోరూం యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.